ప్రజాశక్తి
గురువారం 23 నవంబర్ 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

గడ్డికి గడ్డు కాలం



- పొంచి ఉన్న పశుగ్రాసం కొరత
- వర్షాభావంతో పెరిగిన ఇబ్బందులు
- తెలంగాణ నుంచి తెచ్చుకుంటున్న పల్నాడు వాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వర్షాభావం ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పశుగ్రాసం కొరత పెరుగుతోంది. ఈ రెండుజిల్లాల పరిధిలో గేదెలు, ఆవులకు పచ్చగడ్డితో పాటు ఎండుగడ్డి ఎక్కువగా వినియోగిస్తారు. ఈ ఏడాది వరి విస్తీర్ణం తగ్గడం, పల్నాడులో ఖరీఫ్‌లో నామమాత్రంగా, రబీలో వరి అసలే లేకపోవడం వల్ల ఎండుగడ్డికి రైతులు తెలంగాణ ప్రాంతం నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

రెండు జిల్లాల్లో కలిపి గేదెలు,ఆవులు దాదాపు నాలుగు లక్షలవరకు ఉన్నాయి. నల్గొండ, మహబూబ్‌నగర్ నుంచి గడ్డి ఎక్కువగా తెచ్చుకుంటున్నారు. ప్రధానంగా పచ్చగడ్డి కోసం పశుపోషకులు నానా తంటాలు పడుతున్నారు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో మూడు లక్షల ఎకరాలు బీడు పడిపోవడం వల్ల కూడా పశువులకు అక్కడక్కడ పడి మొలిచిన మొక్కలే దిక్కవుతున్నాయి. ప్రధానంగా గొర్రెలు, మేకలను బీడుపడిన పొలాల్లో మేపడం కన్పిస్తుంది. పశుపోషణకు పశు గ్రాసం, ఇతర ఆహార పదార్ధాలు ధరలు గణనీయంగా పెరగడం ఇబ్బందిగా మారిందని రైతులు చెబుతున్నారు.

చెరువు గట్లు, కాల్వ గట్లపై కూడా పచ్చ గడ్డి గతంలో విరివిగా దొరికేది. మారిన పరిస్థితుల్లో ఈప్రాంతాల్లో కూడా గతంలో మాదిరిగా పచ్చగడ్డి లభ్యం కావడం లేదు. విత్తనాలు నాటి గడ్డిని తయారు చేసి పచ్చగడ్డిని విక్రయిస్తున్న వారు కూడా లేకపోలేదు. పచ్చగడ్డి వినియోగం ద్వారానే గేదెలు, ఆవులు అధిక పాల ఉత్పత్తికి అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో ఈ ఏడాది కరవు తీవ్రత అధికంగా ఉండటం, పలు మండలాల్లో రెండు నెలలుగా కనీస వర్షపాతం లేకపోవడంతో రానున్న కాలంలో పశు గ్రాసం కొరత మరింత పెరగనుంది. సెప్టెంబరులో వర్షాలు నామమాత్రంగా కరవగా అక్టోబరు, నవంబరులో వర్షాలు ఆశాజనకంగా లేకపోవడం వల్ల పశుగ్రాసానికి రానున్న రెండునెలల కాలంలో ఇబ్బంది ఏర్పడనుంది.

పశువుల ఫారాలు నిర్వహించే వారు బోర్ల ద్వారా కొంత భూమిలో గడ్డిని ఉత్పత్తి చేసి తమఫారాల్లోవినియోగించుకుంటున్నారు. కానీ ఇళ్లల్లో పశువులను

▶ 2లో



సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

రేపు గుంటూరుకు గవర్నర్ రాక

ఏర్పాట్లపై అధికారులతో గుంటూరు జిల్లా కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గుంటూరు పశ్చిమ మండలంలోని చల్లావారిపాలెంలో శుక్రవారం నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభా కార్యక్రమంలో పాల్గొంటారని, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలసి అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని గవర్నర్ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక ఏర్పాటు, షామియానా, కుర్చీలు, బారికేట్లు, తాగునీరు సౌకర్యం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలన్నారు. సభా వేదిక పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం సజావుగా చేపట్టాలన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేటట్లు చూడాలని చెప్పారు. గవర్నర్ తోపాటు రాష్ట్ర, జిల్లా ప్రముఖులు, అధికారులు, ప్రజలు పాల్గొనే కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, ఆర్‌డిఒ పి.శ్రీఖర్, జెడ్పి సిఇఒ జె.మోహన్‌రావు, డిటిసి కరీం, డిపిఒ కె.శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు, డిఎఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధిక ఫారం-7లపై త్రిసభ్య కమిటీతో పరిశీలన 7లో

వృద్ధురాలిపై లైంగికదాడి, హత్య కేసులో పదేళ్ల జైలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

వృద్ధురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనలో యువకుడికి పదేళ్ల జైలుశిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ గుంటూరు ఐదవ అదనపు జిల్లా జడ్జి కె.నీలిమ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గుంటూరు నగరంలోని లాలాపేట పోలీస్‌స్టేషను పరిధిలో మూర్తి ఫ్యాషన్ వీధిలో నివాసముంటున్న వృద్ధురాలిని నల్లచెరువు 3వ లైనుకు చెందిన తాతిపోతుల శివశంకర్ (20) గతేడాది జూన్ 1వ తేదీన అత్యాచారం చేసి హత్య చేశాడు. ఆమె వద్ద కొన్ని వస్తువులను దోచుకుని అక్కడినుంచి పారిపోయాడు. జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ ఆధ్వర్యంలో లాలాపేట పోలీసులు నిందితుడ్ని అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో నేరం రుజువుకావడంతో శిక్ష విధించారు. అప్పటి సిఐ ప్రభాకర్ విచారణ త్వరగా పూర్తిచేసి ఛార్జిషీటు దాఖలు చేయడం వల్ల నిందితుడికి శిక్షపడినట్టు ఎస్‌పి అభినందించారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు కాసు వెంకటరెడ్డి పోలీసుశాఖ తరుపున వాదనలు విన్పించారు.

4 లో



వినుకొండలో ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల ధర్నా

చోరీలతో వ్యాపారులు బెంబేలు

- పది రోజుల వ్యవధిలో ఐదు షాపులు, మూడు ఆలయాల్లో చోరీలు
- పోలీసుల నిఘా వైఫల్యమా? దొంగలే తెలివి మీరిపోయారా?

ప్రజాశక్తి-తెనాలి



సిసి పుటేజిలో షాపు తాళం పగులగొడుతున్న దొంగ(ఫైల్)

పోలీసుల నిఘా వైఫల్యమో.. దొంగలు తెలివి మీరిపోయారో తెలియదుకాని మొత్తం మీద తెనాలి పట్టణంలో దొంగలు వరుస చోరీలకు పాల్పడ్డారు. పది రోజుల వ్యవధిలోనే ఐదు షాపులు, మూడు ఆలయాల్లో చోరీ చేశారు. ఒకే రోజు రాత్రి ఐదు షాపుల్లో జరిగిన చోరీ, పదిరోజుల వ్యవధిలో మూడు ఆలయాల్లో జరిగిన చోరీలు రెండూ అర్ధరాత్రి దాటిన తరువాతే జరిగినట్లు తెలుస్తోంది. ప్రధాన కూడళ్లలోనే వరుస చోరీలపై పట్టణంలోని

▶ 2లో



స్పిన్నింగ్ మిల్లులో తనిఖీలు చేస్తున్న అధికారులు

స్పిన్నింగ్ మిల్లులో బాలకార్మికులు

16 మందిని గుర్తించిన అధికారులు - కంపెనీపై కేసు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని సిరిపురం రోడ్డులోని భవనం స్పిన్నింగ్ మిల్లులో బాల కార్మికుల నియంత్రణ శాఖాధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మిల్లులో 16 మంది బాల కార్మికులను గుర్తించి కంపెనీపై కేసు నమోదు చేశారు. బాలకార్మికులను గుంటూరు చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ శాఖ అధికారులకు అప్పగించారు. ఒరిస్సా నుండి కొంతమందిని తక్కువ కూలి మీద పని చేసేందుకు బ్రోకర్ల ద్వారా ఇక్కడికి తెస్తున్నట్లు అధికారుల పరిశీలనలో వెల్లడైంది. గతంలో ఇదే తరహాలో బాల కార్మికులను ఈ మిల్లులో గుర్తించారు. అయినా యాజమాన్యం తీరు మారకపోవడం గమనార్హం. తనిఖీల్లో యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ ప్రొటక్షన్ టెఎస్‌ఐలు బేబీరాణి, లక్ష్మి, బీసీలు బాజిమ్మ, గాయత్రి, లేబర్ ఇన్‌స్పెక్టర్ దేవసేన, ఎఎల్ఒ రెడ్డి, చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ స్వర్ణలత, చైల్డ్ లైన్ సరిత, జిల్లా లీగల్ సొసైటీ పానెల్ నెంబర్ కట్టా కాళిదాసు పాల్గొన్నారు.



ఈద్గా స్థలం పవిత్రను కాపాడతాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ఎంతో చారిత్రాత్మకమైన నగరంపాలెం ఈద్గాను కూలగొట్టి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని స్పష్టం చేశారు. ముస్లిం పెద్దలతో ఈద్గా ప్రాంతాన్ని బుధవారం వారు సందర్శించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ విలేకరులతో మాట్లాడుతూ గుంటూరులో ఈ స్థలం అత్యంత పురాతన చారిత్రాత్మక కట్టడాల్లో ఒకటని అలాంటి ఈద్గాను కూలగొట్టి ప్రైవేటు వ్యక్తులకు స్థలం కేటాయిస్తారని ప్రచారం చేయడం తగదన్నారు. ఈస్థలం పవిత్రతను కాపాడతామన్నారు. రంజాన్, బక్రీద్ తదితర పండగలకు నమాజు చేసుకునేందుకు అనువైన ఈ స్థలాన్ని ఇతరులకు కేటాయించే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ వక్ఫ్ బోర్డ్ లో ఈద్గాలు, మసీదులు , దర్గాలు వక్ఫ్ బోర్డ్ పరిధిలో ఉంటాయని వీటిని పరిరక్షించేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఈద్గా స్థలం ఒక్క అడుగు కూడా ఆక్రమణ గురైనా సహించబోమన్నారు. వక్ఫ్‌బోర్డు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, నాయకులు ఎల్‌ఐసి వలి, మార్కెట్ జానీ, మౌలాలి యాసిన్ పాల్గొన్నారు.

గడ్డికి గడ్డు కాలం

(మొదటి పేజీ తరువాయి)

పోషిస్తున్నవారికి గడ్డి సమస్య పెరిగింది. 2003, 2018లో ఏర్పడిన కరువు పరిస్థితులే ఈఏడాది ఉత్పన్నం అయ్యాయని ఇందువల్ల రానున్నకొన్ని నెలల్లో భూగర్భజలాలు తగ్గిపోయి గడ్డి ఉత్పత్తి తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రతిఏటా అక్టోబరు, నవంబరు నెలల్లో భారీ వర్షాలు, తుపాన్లతో నీటి కొరత లేకపోవడం వల్ల నాలుగేళ్లుగా గడ్డి కొరత రాలేదు. ఈ ఏడాది కొరత రావడంతో ఇప్పటికే గడ్డి సరఫరా లేక చాలామంది తోపుడు బళ్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, రిక్షాలపై సుధూర ప్రాంతాలనుంచి తెచ్చుకుంటున్నారు. గుంటూరు జిల్లాలోని డెల్టా ప్రాంతంలో కూడా ఈ ఏడాది వరి పంట బెట్టకు రావడం వల్ల చాలా ప్రాంతాల్లో పచ్చగడ్డి లభ్యం కావడంలేదు. వరి కోతలు మరో 15 రోజుల్లో ప్రారంభమైతే కొంత మేరకు ఎండుగడ్డి రైతుల వద్ద లభ్యమవుతుందని చెబుతున్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధిగా పని : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి

ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక 23వ వార్డులోని 27వ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వార్డులో రూ.28.22 కోట్ల సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు చెప్పారు. చినరావూరు తోట 18వ వార్డు సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న చైర్పర్సన్ టి.రాధిక మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఇప్పటివరకు రూ.18.11 కోట్ల సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. ఆయా సచివాలయాల పరిధిలో లబ్ధిదారుల వివరాలతో కూడిన బోర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శేషాచలం ఎస్.రఘురామిరెడ్డి దుబాయ్ బాబు, టి.రమేష్, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రూ.10 లక్షలతో మరుగుదొడ్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర విభాగం వద్ద రోగుల సహాయకుల కోసం రూ.10 లక్షలతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు రెండు మూడు రోజుల్లో వీటి నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.

సూపరింటెండెంట్‌కు సన్మానం

ప్రభుత్వ ఆసుపత్రి లో కిడ్నీ రోగికి విజయవంతంగా ఆపరేషన్ చేసిన సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌ను బుధవారం రాయల్ కాప్స్ చైర్మన్ బోళ్ల దేవినాయుడు సత్కరించారు. ఈ సందర్భంగా దేవి నాయుడు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో ఆసుపత్రిలో చేరిన రోగికి వెంటనే ఆపరేషన్ చేసారని అందుకు వారికి కతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.

ఆస్పత్రికి నర్సు విరాళం

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం సంతోషకరమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న శ్రీదేవి ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ.5వేలను విరాళంగా సూపరింటెండెంట్‌కు అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

అంధుల కళ్లల్లో వెలుగు నింపుదాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యను అభ్యసిస్తున్న, విద్యావంతులైన పదివేల మంది అంధుల జీవితంలో సమూల మార్పులు తెచ్చే అత్యాధునిక కళ్ళజోళ్లను రాబోవు మూడేళ్లలో అందిస్తామని రోటరీ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ వడ్లమాని రవి పేర్కొన్నారు. శ్రీ షిరిడి సాయి దీన జన సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ గుంటూరులోని బ్రాడీపేట 4/21 లో నూతనంగా నిర్మించిన దాసిక రామారావు వెంకటలక్ష్మి స్మారక భవనంలో అంధ విద్యార్థులకు అత్యాధునిక కళ్ళ అద్దాలను ఉచితంగా అందించారు. కార్యక్రమానికి శ్రీ షిరిడి సాయి దీన జన సేవా సమితి అధ్యక్షులు ఏ.పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. గత 27 ఏళ్లుగా వందలాది అంధ విద్యార్థులకు బాసటగా నిలిచి దాదాపు 50 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందేటట్లు కషిచేసిన శ్రీ షిరిడి సాయి దీన జన సేవా సమితి అభినందనీయమన్నారు. చదవటం, నడవటం, వస్తువులను గుర్తించడం, మనుషలను గుర్తించడం, లాంటి అనేక ప్రయోజనాలు కృత్రిమ మేధా ద్వారా స్మార్ట్ విజన్ గ్లాసులను ఉపయోగించి పొందవచ్చు నన్నారు. దుబాయిలో నివాసం ఉంటున్న సుంకు సత్యసాయి ప్రకాష్ ఆర్థిక సహకారంతో అత్యాధునిక కళ్ళజోళ్ల పంపిణీని ప్రారంభించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ అంధ విద్యార్థుల జీవితంలో మార్పులు తీసుకురావడానికి శ్రీ షిరిడి సాయి దీన జనసేవా సమితి కృషి శ్లాఘనీయమన్నారు. చదవటం, నడవటం, వస్తువులను గుర్తించడం, మనుషలను గుర్తించడం, లాంటి అనేక ప్రయోజనాలు కృత్రిమ మేధా ద్వారా స్మార్ట్ విజన్ గ్లాసులను ఉపయోగించి పొందవచ్చన్నారు. ఎస్‌హెచ్‌జి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విజయ చందర్, ఆర్.సాంబశివరావు, సమర్ధన సంస్థ కన్వీనర్ రామకృష్ణ పరమహంస, సీనియర్ సిటిజన్ విష్ణుభట్ల రాజారాం, శ్రీ షిరిడి సాయి దీన జన సేవా సమితి కార్యదర్శి పి.ఎస్ మూర్తి పాల్గొన్నారు.

రబీలో మినుము పెసర వేసుకోవాలి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

మండలంలోని రైతులు రానున్న రబి సీజన్లో మినుము, పెసర పంటలు వేసుకోవాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకటరామయ్య బుధవారం తెలిపారు. ఈ రబి సీజన్లో సాగునీరు విడుదల జరగదని ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా మొక్కజొన్న, జొన్న పంటల కు బదులుగా మినుము పెసర పంటలు చేసుకోవాలని ఆయన కోరారు. నీటి ఆధారం సౌకర్యం ఉన్న రైతులు జొన్న పంటలు మాత్రమే వేసుకోవాలని కోవాలని ఆయన సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి రానున్న రబీలో అధిక పంట దిగుబడులు సాధించాలని విజ్ఞప్తి చేశారు.

చోరీలతో వ్యాపారులు బెంబేలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టణంలో అర్ధరాత్రి వేళ చడీచప్పుడు లేకుండా దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. అది కూడా ప్రధాన కూడళ్ళలో. ఇలా వరుసగా జరుగుతున్న దొంగతనాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. పదిరోజుల క్రితం ఐగు షాపుల్లో జరిగిన చోరీ ఘటన మరిచే లోగా పోలీసులను ఆదమరిపించి, మంగళవారం అర్ధరాత్రి దాటాక రజకచెరువు కూడలిలోని ఆంజనేయస్వామి, సాయిబాబాగుడి, రామాలయంలో దొంగలు పడ్డారు. ప్రవేశ ద్వారాల తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు హుండీలను పగులగొట్టి అందులో నగదును అపహరించారు. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, సిసిటివి పుటేజి పరిశీలనలో నిమగ్నమయ్యారు.

సరిగ్గా పదిరోజుల క్రితం అంటే ఈనెల 13న అర్ధరాత్రి దాటిన తరువాత దొంగలు మార్కెట్ కూడలిలోని ఐదు షాపుల తాళాలు పగులగొట్టి నగదును అందిన వరకూ దోచుకున్నారు. మరో రెండు షాపుల షట్టర్లు పగుల గొట్టేందుకు విఫలయత్నం చేశారు. తెల్లవారి వ్యాపారులు వచ్చి షాపుల తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ షాపు, టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు షాపుల్లో దొంగతనం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే వ్యాపార కూడళ్లలో ఒకే దఫా ఐదు షాపుల్లో దొంగతనం జరగటం పట్ల వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్‌ను కూడా పిలిపించారు. సిసి టివి పుటేజి పరిశీలనలో ఒకే వ్యక్తి పలుగుతో తాళాలు పగులగొట్టి షాపుల్లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది. నాలుగు రోజుల క్రితం సోమసుందరపాలెం పంచాయతీ పరిధిలోని ఆటోనగర్‌లో ఇంజన్ ఆయిల్ విక్రయించే షాపులోనూ దొంగలు పడ్డారు. దాదాపు రూ.లక్ష వరకూ నగదును అపహరించారు.



-మార్కెట్ కూడలిలో పగులగొట్టిన షాపు షట్టరు తాళం (ఫైల్).. దొంగలు పగులగొట్టిన రామాలయం తాళం


టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా వైఫల్యమా...

వరుసగా జరిగిన దొంగతనాల్లో పట్టణ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కావటం గమనార్హం. ఈనెల 13న ఐదు షాపుల్లో చోరీ జరిగితే వాటిలో నాలుగు షాపులు టూటౌన్ పరిధిలోవే. మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగిన మూడు ఆలయాలు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనివే. పైగా ఆలయాలు ప్రధాన కూడలిలో ఉన్నవే. ఘటనా స్థలం పోలీస్ స్టేషన్‌కు చాలా దగ్గర కూడా. దీంతో రాత్రి వేళ నిఘా వైఫల్యమే చోరీలకు కారణమని ప్రజలంటున్నారు.

దర్యాప్తు చేస్తున్నాం..

మార్కెట్ కూడలిలో జరిగిన దొంగతనంలో నాలుగు షాపులు మా పరిధిలోనివే. తాజాగా దొంగతనం జరిగిన ఆలయాలు కూడా మా పరిధిలోనివే. రెండు ఘటనల్లోనూ అపహరణకు గురైన నగదు చాలా తక్కువే. ఈనెల 13న జరిగిన చోరీల కేసులో సిసిటివి పుటేజి ఆధారంగా దర్యాప్తు చేస్తున్నాం. పుటేజిలో దొంగ రైల్వే స్టేషన్ రోడ్డు వైపు వెళ్లినట్లు కనిపంచింది. తదుపరి ఎక్కడా పుటేజిలో కనిపించలేదు. దర్యాప్తు చేస్తున్నాం. ఆలయాల్లో చోరీకి సంబందించి అనుమానితులను విచారిస్తున్నాం. రాత్రి వేళ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

ఎస్.వెంకట్రావ్, సిఐ, టూటౌన్, తెనాలి.



మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్‌కు నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరావు 22వ వర్ధంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవకే అంకితపై కోటేశ్వరరావు పనిచేశారని, మంత్రిగా మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, జనసేన నియోజక వర్గం ఇన్‌ఛార్జి సిహెచ్.శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు డి.రాజు, కార్యదర్శి షేక్ రియాజ్ పాల్గొన్నారు.



వివేక పాస్టర్ స్కూల్ విద్యార్థులకు దంత పరీక్షలు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని వివేకా ఫాస్టర్ స్కూల్ లో విద్యార్థులకు ఉచిత మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. సిరి డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి 500 మంది విద్యార్థులకు దంత వైద్యులు దంత వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. వివేక స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పల సుకుమార్ బాబు మాట్లాడుతూ స్కూళ్లలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. శిబిరంలో సిరి డెంటల్ వైద్యులు డాక్టర్ నవ్య, డాక్టర్. బ్లేస్సి, మేనేజర్ జగదీష్, వివేక ఫాస్టర్ స్కూల్ ఉపాధ్యాయులు

చెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఆక్రమణ వివాదం

ప్రజాశక్తి-మాచర్ల

చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రహరి గోడ చివరి భాగంలో ఉన్న బురుజులో కొంత భాగాన్ని ప్రక్కన ఇంటి నిర్మాణం చేస్తున్న వ్యక్తి కూల్చటంతో బుధవారం వివాదం జరిగింది. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వర రావు, ఇఓలు ఈ విషయంపై వెంటనే స్పందించి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ దేవాలయ ప్రహరిని అనుకుని ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తున్నాడని వివరించారు. అతని స్థలానికి అనుకుని ఉన్న దేవాలయ బురుజు కొంత భాగాన్ని అతను కూల్చినట్లు తెలిపారు. ఈ ఘటనపై పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు అతనిని పిలిపించి కూల్చిన భాగాన్ని యధావిధిగా కట్టుబడి చేయాలని అతనిచే ఒప్పందం చేయించి పంపినట్లు నాగేశ్వరరావు తెలిపారు. చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఎంతో చరిత్ర ఉందని, పురాతన దేవాలయం కావడంతో కొన్ని భాగాలు శిధిలావస్థకు చేరుకుంటున్నట్లు చెప్పారు. ఇదే అదునుగా చూసుకుని కొందరు ఆక్రమణదారులు



దేవాలయాలకు చెందిన ఆస్తులను ఆక్రమించుకోవటం జరిగిందన్నారు. ఆలయ శాఖ అధికారులు చారిత్రక అనవాళ్ళు చెరిగిపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ సైదా (50) మృతి చెందాడు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన సైదా, ఊరిలో నుండి ప్రధాని రహదారిపైకి ద్విచక్రహనంపై వస్తుండగా ప్రధాన రహదారులో హైదరాబాదు నుండి కంభం వైపు వెళ్తున్న వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో సైదా అక్కడికక్కడే మృతి చెందాడు. సైదా మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 30,479
మిర్చి ఎగుమతి	: 30,591
మిర్చి నిల్వ	: 10,700

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 24,000
నెం.5	14,200 - 19,000
273	11,000 - 19,000
341	8,000 - 22,000
4884	10,500 - 10,500
సూపర్ 10	22,000 - 22,000
	నాన్ ఎసి
తేజ	9,000 - 24,000
బడిగి	12,000 - 24,000
దేవనూరు డీలక్స్	8,500 - 20,000
తాలుకాయలు	6,000 - 12,500
	ఎసి
334	10,000 - 22,000
నెం.5	14,000 - 14,000
273	17,000 - 17,000
341	9,000 - 21,000
తేజ	9,500 - 23,200
బడిగి	14,000 -25,000
దేవనూరు డీలక్స్	17,000 -17,000
తాలుకాయలు	7,000 -11,000



నిర్మల స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వినుకొండ : అక్టోబర్ 30 న గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. అందులో పాల్గొన్న నిర్మలా ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి వెంకటరెడ్డి 100 మీటర్స్ పరుగు పందెంలో రెండవ స్థానం, 200 మీటర్స్ పరుగుపందెంలో మూడవ స్థానంలో, 9 వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ 100 మీటర్ల పరుగు పందెంలో, 200 మీటర్స్ లో మూడువ స్థానాన్ని, 9వ తరగతి విద్యార్థిని ఎమ్.శివపార్వతి 800 మీటర్ల పరుగుపందెంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. 9 వ తరగతి చదువుచున్న జాహ్నవి 400 మీటర్స్ 4 వస్థానాన్ని దక్కించుకుంది. ఈ నెల 23, 24, 25 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్- 14 లో 7 వ తరగతి వి విద్యార్థి వెంకట్ రెడ్డి పాల్గొంటాడని ప్రిన్సిపల్ ఎస్. రాణి గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుసుపీరియర్ సిస్టర్. కాస్పర్, సిస్టర్ బెసిడిక్టా, సిస్టర్ చిన్ని గుండపురెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అథ్లెటిక్స్ కోచ్ డి.అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు బి. జోనా నాయక్, జి.వంశీ, ఏ.శ్రీను, సైదమ్మ పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామ కాపురస్తురాలైన చల్లపల్లి రాజేంద్రప్రసాద్ గారి భార్య సంగీత సంజాయిషీ పొంది ఇచ్చుచున్న పేపర్ పబ్లికేషన్. నా క్లయింటు గుంటూరు నుండి నంబూరు గ్రామమునకు 5-9-2023 తేదీన ఆటోలో వెళ్ళుచుండగా పెదకాకాని సెంటర్‌లో తన వద్ద ఉన్న బ్యాగ్‌ను పోగొట్టుకున్నది. అట్టిబ్యాగులో మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్, 1వ పుస్తకం, 550 వాల్యూం, 259 టు 262 పుటలలో డాక్యుమెంటు నెం. 419/79 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి నంబూరు గ్రామంలో 429/బి2బి లో య.0.05 సెంట్లు గల ఒరిజినల్ డాక్యుమెంటు పోగొట్టుకొని వున్నారు. ఈ డాక్యుమెంటు ఎవరికన్నా దొరికితే నాకు గానీ, నా క్లయింటునకు గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్ లోగానీ అందించవలసినదిగా తెలియపరచటమైనది.

కె.కుటుంబరావు, అడ్వకేట్, తెనాలి.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన సత్తెనపల్లి నివాసియైన షేక్ జానిబాష (తండ్రి ఖాశింసైదా సాహెబ్) ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా నా క్లయింటుకు చెందిన లింకు డాక్యుమెంటు రిజిష్టర్డు నెం. 4043/2018 తేదీ 19-6-2018 అనగా కంచేటి చిన రామయ్యగారి పేరు మీద వెలుగూరి నాగప్రవీణ్ కుమార్ చే రిజిష్టరు (విక్రయ దస్తావేజు) ఒరిజినల్‌ను అనేక దస్తావేజులతో కలిపి ది. 18-11-2023న అమ్మకం నిమిత్తం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామం వెళ్లి బ్రోకర్‌కు జిరాక్స్ కాపీలు ఇచ్చి పాకాలపాడులో కూడా జిరాక్స్ కాపీలు వేరొక బ్రోకర్‌కు ఇచ్చే సందర్భంలో మార్గమధ్యంలో ఎక్కడో లింకు డాక్యుమెంటు అయిన పైన వివరించిన ఒరిజినల్ దస్తావేజు మిస్ అయి కనిపించలేదు. నా క్లయింటు రెంటపాళ్ల మరియు మార్గమధ్యంలో వెతికి రూరల్ పోలీస్‌స్టేషన్, సత్తెనపల్లిలో ది. 20-11-2023 న రిపోర్టు ఇచ్చియున్నాడు. ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు ఫోన్ ద్వారా నేరుగా గాని సమాచారం ఇవ్వగలందులకు ఈ బహిరంగ ప్రకటన. దానిని ఎవరూ అక్రమంగా ఉపయోగించరాదు.

చిరునామా :
షేక్ జానిబాషా
ఫోన్ : 8297668430

పిన్నమనేని పాములయ్య,
అడ్వకేట్, సత్తెనపల్లి.

సత్తెనపల్లి.
తేది:22-11-2023 **సెల్ : 9989484950**

ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
ఓ.యస్.నెం. 81/2018

బిట్వీన్:
గుంటూరు వెంకట నాగ సుధాకర్ ...వాది
వర్సెస్
శ్రీరామ్ రామరావు (డైడ్) మరియు 7గురు ఇతరులు
డి5: శ్రీరామ్ జయేంద్ర కృష్ణ, తండ్రి రామరావు వయస్సు:33సం॥, ప్రవేట్ ఉద్యోగి
డి6: శ్రీరామ్ విజయ చంద్ర, తండ్రి రామరావు, వయస్సు:30సం॥, వ్యాపారం
ఇద్దరి రెసిడెన్సీ ఫ్లాటు నెం.505, తపస్విని నివాసం. బర్నేపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
డి7: శ్రీరామ్ కోటేశ్వరమ్మ భర్త నాగేశ్వర రావు, వయస్సు:68 సం॥, గృహిణి, నివాసం:నాగండ్ల గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా.
...ప్రతివాదులు

పై నంబరు గల దావాలో మీరు ప్రతివాదులు అయి వున్నారు. శ్రీకోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది:30-11-2023వ తేదీన వాయిదా ఉన్నదని తెలియజేయడమైనది. కావున వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషములకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:30-11-2023

బి.కోటేశ్వరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 200/2019 in OS No. 135/2019

Between :
Redrouthu Ram Mohan Rao
Chakrayapalem Village ... DHR
And
Chandu Samrajyam (died),
Chandu Prasada Rao and others,
Chakrayapalem Village .... JDRs

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్స్ యొక్క స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 20-12-2023వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Tenali Regn. District - Kolluru Sub D-Vemuru Mandal - Kuchellapadu Village - Vellabadu Village Panchayat area- Kuchellapadu Village, D.No. 376-4, an extent of Ac.2-30 Cents, out of it an extent of Ac.1-66 cents of wet land bounded by :
East : Land of Thodeti Yesudasu
North : Land of Thodeti Yesudasu
Again East : Land of Thodeti Yesudasu
South : Polimera Circar Donka
West : Land of Addepalli Ravi
Again North : Land of Pinnamaneni Venkateswara Rao
with in the four boundaries an extent of Ac. 1-66 cents of wet land
DHR value : Rs. 25,00,000/-
Amina Value Rs. 16,60,000/-
Sale Date : 20-12-2023.

నోట్ : ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారు ది. 11-4-2019న జప్తు చేసియున్నారు. ఇ.సి. దాఖలా 1 మరియు 2 కాలంల ప్రకారం ది. 7-8-2021 మరియు 31-10-2021న వరహాపురం పిఏసిఎస్ వారికి తనఖా చేసియున్నారు. శ్రీ కోర్టువారి జప్తు తర్వాత తనఖా కాబట్టి, సదరు తనఖాకు లోబడనవసరం లేదు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
ఎ.విజయకుమారి,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 8501976789

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్, నరసరావుపేట.
OS నెం. 447/2021.

బిట్వీన్:-
షేక్ కరీముల్లా .... వాది
మరియు
షేక్ ఖాసీం వలి మరియు ఇతరులు ....ప్రతివాదులు
To,
ప్రతివాది నెం.4) షేక్ గౌషియా(45సం॥) W/o ఇబ్రహీం, ముస్లిం, గృహిణి, నివాసం 10 వ వార్డ్, బోటిమీద, మాచర్ల టౌన్ & మండలం, పల్నాడు జిల్లా.

పై నెం. దావాలో వాది దావా షెడ్యూల్ దాఖలా ఆస్థులను బాగ పంపిణీ చేయమని కోరుతూ పై నెం. దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు మీకు దావా నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా నోటీసులు మీకు జారిచేయమని ఆర్డర్ వేసిఉన్నారు.కావున ది. 30-11-2023 న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా ది. 30-11-2023.

శ్రీరామినేని ప్రసాదు,
న్యాయవాది, ప్రకాష్ నగర్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
Cell.No: 81067 60799.

ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
ఇ.పి 8/2023 ఇన్ ఓ.యస్.నెం.141/2021

బిట్వీన్:
గణేశుని కోటేశ్వరరావు ...డి.హెచ్.ఆర్
అండ్
గణేశుని హరిబాబు తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు:45సం॥, వ్యవసాయం, రెసిడెన్సీ విశ్వబ్రాహ్మణ కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా ...జె.డి.ఆర్

పై నెంబర్ గల దావాలో మీరు ప్రతివాది/జె.డి.ఆర్ అయి ఉన్నావు. శ్రీ కోర్టు వారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది:30-11-2023వ తేదీన వాయిదా ఉన్నదని తెలియజేయడమైనది. కావున వాయిదా రోజున ఉదయం 10-30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:30-11-2023

డి.వి.నాగరాజు,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెంబర్.. 183/2023
ఇన్ ఐ.ఏ.నెంబర్.. 588/2016
ఇన్ ఓ.ఎస్. నెంబర్. 480/2012

వీర శైవ లింగాయత్ సంఘం, చిలకలూరిపేట రిప్రజెంటెడ్ బై సెక్రటరీ కొయ్యలగుంట చంద్రశేఖర్ ...పిటీషనర్/ వాది
మరియు
వాలెం నీలకంతయ్య వగైరాలు ...రెస్పాండెంట్స్
టు
ఆర్ 2 వాలెం మహేష్ తండ్రి నీలకంతయ్య
ఆర్ 3 వాలెం వెంకటేష్ తండ్రి నీలకంతయ్య
ఆర్ 4 వాలెం భ్రమరాంబ భర్త నీలకంతయ్య
అందరూ అడ్రస్సు మేదర బజార్., చిలకలూరిపేట (పోస్ట్ అండ్ మండలం).,522616.,పల్నాడు జిల్లా

పై నెంబర్ దావాలోని ఐ.ఏ.నం. 183/2023 పిటిషన్ లో పై కోర్టు వారి నుండి మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు ఉద్దేశ్య పూర్వకంగా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 8-12-2023 కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా రోజున ఉదయం 10:30 గం కు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొన గలరు. లేని యెడల పిటీషన్ ను మీ పరోక్షమున తీర్మానించ బడును.

//కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం// **ఇట్లు**

బి. అనిల్ కుమార్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెంబర్.. 184/2023
ఇన్ ఐ.ఎ.నెంబర్.. 589/2016
ఇన్ ఓ.ఎస్. నెంబర్. 480/2012

వీర శైవ లింగాయత్ సంఘం, చిలకలూరిపేట రిప్రజెంటెడ్ బై సెక్రటరీ కొయ్యలగుంట చంద్రశేఖర్ ...పిటీషనర్/ వాది
మరియు
వాలెం నీలకంతయ్య వగైరాలు ...రెస్పాండెంట్స్
టు
ఆర్ 2 వాలెం మహేష్ తండ్రి నీలకంతయ్య
ఆర్ 3 వాలెం వెంకటేష్ తండ్రి నీలకంతయ్య
ఆర్ 4 వాలెం భ్రమరాంబ భర్త నీలకంతయ్య
అందరూ అడ్రస్సు మేదర బజార్., చిలకలూరిపేట (పోస్ట్ అండ్ మండలం).,522616.,పల్నాడు జిల్లా

పై నెంబర్ దావాలోని ఐ.ఏ.నం. 184/2023 పిటిషన్ లో పై కోర్టు వారి నుండి మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు ఉద్దేశ్య పూర్వకంగా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 8-12-2023 కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా రోజున ఉదయం 10:30 గం కు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొన గలరు. లేని యెడల పిటీషన్ ను మీ పరోక్షమున తీర్మానించ బడును.

//కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం// **ఇట్లు**

బి. అనిల్ కుమార్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెంబర్.. 185/2023
ఇన్ ఓ.ఎస్. నెంబర్. 480/2012

వీర శైవ లింగాయత్ సంఘం, చిలకలూరిపేట రిప్రజెంటెడ్ బై సెక్రటరీ కొయ్యలగుంట చంద్రశేఖర్ ...పిటీషనర్/ వాది
మరియు
వాలెం నీలకంతయ్య వగైరాలు ...రెస్పాండెంట్స్
టు
ఆర్ 2 వాలెం మహేష్ తండ్రి నీలకంతయ్య
ఆర్ 3 వాలెం వెంకటేష్ తండ్రి నీలకంతయ్య
ఆర్ 4 వాలెం భ్రమరాంబ భర్త నీలకంతయ్య
అందరూ అడ్రస్సు మేదర బజార్., చిలకలూరిపేట (పోస్ట్ అండ్ మండలం).,522616.,పల్నాడు జిల్లా

పై నెంబర్ దావాలోని ఐ.ఏ.నం. 185/2023 పిటిషన్ లో పై కోర్టు వారి నుండి మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు ఉద్దేశ్య పూర్వకంగా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 8-12-2023 కి వాయిదా అయి వున్నది. కావున వాయిదా రోజున ఉదయం 10:30 గం కు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొన గలరు. లేని యెడల పిటీషన్ ను మీ పరోక్షమున తీర్మానించ బడును.

//కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

ఇట్లు
బి. అనిల్ కుమార్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

ఐక్య పోరాటాల ద్వారానే కనీస వేతనాలు సాధన

27 , 28 తేదీలలో మహా ధర్నా జయప్రదం చేయండి: సిఐటియు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు, కార్మిక చట్టాల రక్షణ, ఉపాధి అవకాశాలు, న్యాయమైన ఇతర డిమాండ్ల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఆంజనేయ నాయక్ పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ లు ప్రకటన జారీ చేశారు. ఈ మేరకు బుధవారం పల్నాడు విజ్ఞాన కేంద్రంలో 36 గంటల మహా ధర్నా జయప్రదంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ శ్రామిక ప్రజల సంక్షేమం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ 12 వేలు మాత్రమే చెల్లించి శ్రమ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. కాంట్రాక్టర్ల వ్యవస్థ వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు బోర్డు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు ప్రత్యక్షంగా సహకరించడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్లకు కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వానికి, మోడీకి రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి ,జనసేన పార్టీలు బిజెపి విధానాల పట్ల మాట్లాడడంలేదన్నారు. కార్మిక, కర్షక, అసంఘటిత రంగ కార్మికుల హక్కులు,కనీస వేతనాలు సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చెందిన రూ 900 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలకు మళ్లించి భాను నిర్మాణ కార్మికులకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని తక్షణమే మళ్లించిన నిధులను సంక్షేమ బోర్డుకు జమచేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే 36 గంటల మహా ధర్నా లో కార్మికులు కర్షకులు రైతు కూలీలు భవన నిర్మాణ కార్మికులు స్కీం వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



ఫిట్ జి పోటీల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వినుకొండ

జాతీయస్థాయి ఫిట్ జి సంస్థ ఆధ్వర్యంలో గత నెల అక్టోబర్ 29వ తేదీన నిర్వహించిన పోటీలలో గీతమ్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 10వ తరగతిలో శ్రీలేఖ, లీలాసాగర్, అఖిల్ , యశ్వంత్ 9వ తరగతి నుండి హరినాగవర్ధన్ కీర్తన మేఘనా రెడ్డి 8వ తరగతి నుండి యశస్విని జగన్మోహన్ రెడ్డి మణికంఠ 7వ తరగతి నుండి షోయబ్ ఆన్సర్ వర్షిత, సాయి సుదీప్తి, 6వ తరగతి నుండి యస్విత, షారుఖ్, ఇష్రత్, దుష్యంత్ , 5వ తరగతి నుండి ప్రతీక్, చేతన్, వెలుగొండా రెడ్డి లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫిట్ జి స్కాలర్షిప్ కు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎం. కష్ణవేణి తెలియజేశారు. జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల ధర్నా



పిడుగురాళ్లలో..

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే మెరుగైన వేతనాలు పెంచుతామని చెప్పి ఆచరణలో మాట తప్పని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు



నరసరావుపేటలో పిడి బి.అరుణకు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

ప్రకారం గ్రాడ్ డ్యూటీ నీ వెంటనే అమలు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 పెంచాలని, రిటైర్మెంట్ బెని ఫిట్స్ టీచర్ కు ఐదు లక్షలు, ఆయాకు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, పెం డింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, కాన్వెంట్ బిల్లు వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్స్ పరిహారం ఆయాకు, టీచర్లకు పరిహారం వెంటనే ఇవ్వాలని, ఎఫ్ ఆర్ సి యాప్ను రద్దు చేయాలని,చివరి జీవి తంలో 50 శాతం పెన్షన్గా ఇవ్వాలని, తదితర డిమాండ్ల కోసం డిసెంబర్ 8 నుంచి జరిగే నిరవధిక సమ్మెలో అంగ న్వాడీల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి తెగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 27,28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు కార్య దర్శి డి.శాంత మణి, అంగన్వాడి వర్కర్స్ శివ రంజని, కవిత, బాజీబీ, జయ కుమారి , రాణి,హసీనా,శివకుమారి,రమాదేవి, ఆనంద కుమారి, సరస్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ బి.అరుణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డాదేవి, కోశాధి .కారి ప్రసన్న, నరసరావుపేట ప్రాజెక్టు కార్య దర్శి నిర్మల, రమణ, ఎటి యుసి నాయకు రాలు హెల్డాఫ్లారిన్, హసీనా, శివ పార్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ఒక్కరోజు నిరసన దీక్ష కార్యక్రమంలో వినుకొండ టౌన్, నూజెండ్ల, వినుకొండ మండలం, శావల్యాపురం మండలాల నుంచి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటి, పెన్షన్ అమలు ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి నిర్వహించే నిరవధిక సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శిం చారు. వేతనాలు పెంచాలని వేతనాల పెంపు గ్రాటివిటీ అమలు తదితర సమస్యలు అనేకమార్లు విజ్ఞప్తి చేశామని మార్చి 23వ తేదీ న శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన్వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదని, అక్టోబర్ 9వ తేదీన అధికారులతో జరిగిన చర్చలలో కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. డిసెంబర్ 8 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేయాలని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, అనుబంధ అంగన్వాడీ యూనియన్లు నిర్ణయించినట్లు చెప్పారు. డిసెంబర్ 8 నుండి నిరవధిక సమ్మె లోగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని, ఇందులో భాగంగా సమ్మె నోటీసు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ జిల్లా ట్రెజరర్ ఎఎల్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ ఎలక్షన్ కంటే ముందు ఇచ్చిన హామీని అంగ న్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటిని మన రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న మినీ సెంటర్లు అన్నింటిని మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అంతవరకు మెయిన్ సెంటర్ల టీచర్లకు ఇచ్చే అంత వేతనం ఇవ్వాలని మొదలైన డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో వినుకొండ టౌన్ కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జి. పద్మ, బి. శ్రీదేవి పాల్గొన్నారు.

నేడు జిడిసిసి బ్యాంక్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-అమరావతి

దిడుగు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే శంకరరావు 10 గంటలకు పాల్గొంటారని మండల పార్టీ కన్వీనర్ భవిరిశెట్టి హనుమంతరావు బుధవారం తెలిపారు. 11:30గం. జీడీసీసీ బ్యాంకు ప్రారంభోత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డితో కలసి పాల్గొంటారని చెప్పారు.

యుటిఎఫ్ నూతన కమిటీలు ఎన్నిక

ప్రజాశక్తి - దుర్గి

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటి ఎఫ్) దుర్గి మండలం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం మాచర్ల యుటిఎఫ్ ప్రాంతీయ కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్య క్షులు పి.ప్రేమ్ కుమార్ హాజరయ్యారు ఈ ఎన్నికను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు అయినా ఏ. శ్రీనివాసరావు, ఎ.నాసర్ రెడ్డి, ఆయేషా సుల్తానా సమక్షంలో జరిగింది. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జిపిఎస్ రద్దు చేసే వరకు యుటిఎఫ్ పోరాటం ఆపదని అన్నారు. ఈ నెల 26న యుటిఎఫ్ పల్నాడు జిల్లా కౌన్సిల్ సభ విజయవంతం చేయాలని మాచర్ల ప్రాంతీయ కేంద్రం నుండి యుటి ఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.

దుర్గి మండలం యుటిఎఫ్ అధ్య క్షులుగా కె.దుర్గా ప్రసాద్ అలాగే గౌరవాధ్య క్షులుగా ఎన్. రాధాకృష్ణ మూర్తి , సహా అధ్య క్షులుగా ఆర్.అమర లింగేశ్వరరావు సహా ధ్యక్షురాలుగా కె.లీలావతి, ప్రధాన కార్య దర్శిగా ఇ.రాంబాబు, కోశాధికారిగా ఎం.రంగయ్య, జిల్లా కౌన్సిలర్లుగా వై.ఏడు కొండలు, టీ.శ్రీనివాసరావు, ఎ. రమేష్, కె.రాధికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శులుగా కె.శ్రీను నాయక్ ఎం.శివయ్య, దుర్గ శ్రీనివాసరావు, వై..సుబ్బారావు జి.శ్రీనివాసరావు, జుబేరియా బేగం, వి.మమతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

విద్యావ్యవస్థ పటిష్టానికి నూతన కమిటీ పోరాటాలు జరపాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్కుమార్ సూచించారు. స్థానిక జడ్పి బాలికల హైస్కూల్లో మంగళవారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా అధ్యక్షులు ప్రేమ్కుమార్ మాటాడారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కె శ్రీనివాసరాజు, కె కేశవరెడ్డి, గౌరవ అధ్య క్షులుగా కెవి నారాయణ, ఉపాధ్యక్షులుగా వి బాలాజీనాయక్, సహాధ్యక్షురాలుగా కె సుమతి, కోశాధికారిగా ఖాదర్వలి, మహిళా కార్యదర్శిగా ఎల్.చిన్నకుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీనిఈ సందర్భంగా నాయకులు ఎ .నాసరరెడ్డి, ఎ.శ్రీనివాసరావు, ఎస్కె ఆయేషాసుల్తానా, ఎస్ శాంతాబాయ్, పి పట్టాబి, రామారావు అభినందించారు.

ప్రజాశక్తి-రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ నూతన కమిటి ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి .కాంతారావు, టి అరుణ్ కుమార్ పరిశీలకులుగా పర్యవేక్షించారు గౌరవ అధ్యక్షులుగా కె.వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా పి సిహెచ్ నాసరయ్య, ప్రధాన కార్యదర్శిగా పి సుదర్శనం, సహాయ అధ్యక్షులుగా పి రామకృష్ణ, కోశాధికారిగా జి.రామాచారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తా నని చెప్పారు. నూతన కమిటీకి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



8వ రోజు కొనసాగుతున్న పెన్షనర్స్ నిరవధిక ధర్నా

పెన్షనర్స్ భవనంలోని అద్దె గదులను వెంటనే ఖాళీ చేయాలి

ఇరుపక్షాలతో చర్చల అనంతరం తహశీల్దార్ ఆదేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం కింద అద్దె గదులను వెంటనే ఖాళీ చేయాలని తహశీల్దార్ ఎస్ సురేష్ ఆదేశించారు. అద్దె గదుల లీజు గ్రీమెంటు గడువు ముగిసినందున ఖాళీ చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక ధర్నా కార్యక్రమం బుధవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఇరుపక్షాల వారికి తహశీల్దార్ ఎస్ సురేష్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికే గడువు ముగిసినప్పటికీ ఖాళీ చేయకపోవడం సరికాదని, వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ ఖాళీ చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. ధర్నాలో పెన్షనర్స్ ప్రతాప్ రెడ్డి,జి మురహరిరావు, బొడ్డు రామారావు, ఆర్ పురుషోత్తం, పోతులూరయ్య , లక్ష్మీనారా యణ, నాయుడు, కె వెంకటరావు, శంగారం, లియో రాజు, జెలుద్దీన్, శ్రీనివాసరావు, చంద్రయ్య, రమాదేవి, ఉషారాణి, రామకోటయ్య, ప్రభుదాసు, కుటుంబ రావు,నరసింహారావు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

27, 28 తేదీల్లో విజయవాడకు తరలిరావాలని సంఘాలు పిలుపు



మంగళగిరిలో మాట్లాడుతున్న శివశంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కర్షక, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ అనుకూల పంటల బీమా పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమా సంస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా అమరులైన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు రుణాలను రద్దు చేసి కేరళ తరహా రైతు రుణ ఉపశమన చట్టాన్ని తేవాలని, ఆత్మహత్యలను నివారించాలని కోరారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించి పునరావసం కల్పించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు వి.భారతి, జి.నాగేశ్వరావు, బి.జానారెడ్డి, ఎ.సాంబిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎ.ప్రకాష్‌రావు, ఎస్.రామిరెడ్డి, బి.సత్యమారెడ్డి పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మహాధర్నా జయప్రదం కోసం మండల కేంద్రమైన ఫిరంగిపురంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో మొత్తం దేశమే అస్తవ్యస్తంగా తయారైందని, ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. వ్యవసాయన్ని దెబ్బతీసి ఆహార భద్రతకు ముప్పు తెస్తోందని, కార్మికుల హక్కులను కాలరాసేలా లేబర్ కోడ్‌లు తెచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతోందని, పోరాటాలపై ఉక్కుపాదం మోపుతోందని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తోందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని, పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం గిట్టుబాటు ధర అమలు చేయాలని స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ప్రజలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, రూ.60కు లీటరు ఇంధనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, రైతు సంఘం నాయకులు ఎం.వెంగల్‌రెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రసాద్, బిక్షాలు, థామస్ పాల్గొన్నారు.



పింఛనుదారులకు బయోమెట్రిక్ అప్‌డేషన్ చేస్తున్న సిబ్బంది

జిఎంసి కార్యాలయంలో బయోమెట్రిక్ అప్‌డేషన్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

పింఛను పంపిణీలో ఎదురవుతున్న బయోమెట్రిక్ సమస్యల పరిష్కారానికి నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ బయోమెట్రిక్ అప్‌డేషణ్ క్యాంప్ నిర్వహించారు. పింఛను పంపిణీ సమయంలో కొందరికి ఆధార్ బయోమెట్రిక్ విఫలం అవ్వడం వలన పింఛను అందించలేక పోతున్నామని, అటువంటి వారిని వార్డు సచివాలయాల వారీగా గుర్తించి, సమస్య పరిష్కారానికి యుఐడిఎఐకి రిపోర్ట్ పంపామని జిఎంసి అడిషనల్ కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి తెలిపారు. యుఐడిఎఐ రీజినల్ కార్యాలయ సిబ్బంది జిఎంసిలో స్పెషల్ బయోమెట్రిక్ అప్‌డేషణ్ క్యాంప్ ఏర్పాటు చేసి, ఆయా పింఛను దారులకు ఆధార్ అప్‌డేషన్ చేశారన్నారు. కార్యక్రమంలో మేనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ పిఒ సాంబశివరావు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆర్డిఎ ఏపిఒ లక్ష్మీ, యుఐడిఎఐ రీజినల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో సిసి రోడ్డు, డ్రెయిన్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 18వ డివిజన్, ఆర్.అగ్రహారంలోని ఏడుగొందుల సందు, పట్నంబజార్లలో సుమారు రూ.66 లక్షలతో సి.సి రోడ్లు, సి.సి డ్రెయిన్లకు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే 18వ డివిజన్‌లో 80 శాతం అభివృద్ధి పనులు నిర్వహించినట్లు చెప్పారు. నగరంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు ప్రాధాన్యతా క్రమంలో వేగవంతంగా చేయిస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ రద్దీ దష్ట్యా ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్.వెంకట రమణ, జి.నాగరంగమణి రమేష్, ఎస్.ఉమామహేశ్వరి రాజేష్, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

రూ.7 లక్షల పరిహారమివ్వాలి - మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కౌలురైతు సంఘం

ప్రజాశక్తి- మేడికొండూరు

అప్పుల బాధ తాళలేక, ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.7 లక్షల పరిహారం ఇవ్వాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, నాయకులు బి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని ఎలవర్తిపాడుకు చెందిన ఓర్సు సోమయ్య (30) అనే యువ కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఆ కుటుంబాన్ని నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పదేళ్ల నుండి కౌలు వ్యవసాయం చేస్తున్న సోమయ్య 5 నుండి 8 ఎకరాల వరకూ సాగు చేస్తున్నాడని, రెండేళ్లుగా మిర్చిపైరుకు తామర పురుగు, బొబ్బరు వైరస్ సోకడం వల్ల రూ.10 లక్షల వరకూ అప్పులయ్యాయని చెప్పారు. ఈ ఏడాది మిర్చికి మంచి ధర ఉండడంతో పంట బాగా పండితే అప్పులు తీరుతాయని భావించి మూడున్నర ఎకరాల్లో మిర్చి, అరెకరంలో పత్తి వేశాడని, అయితే వర్షాభావం, ప్రభుత్వం సాగునీరు విడుదల చేయని కారణంగా మళ్లీ నష్టాలు తప్పవనే నిరాశతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మృతునికి 13 ఏళ్ల కుమారుడు, 11 ఏళ్ల కుమార్తె, భార్య, మతిస్థిమితం లేని తల్లి ఉన్నారని, ఆ కుటుంబానికి వ్యవసాయం కోసం చేసిన అప్పులు రూ.12 లక్షలుండగా కొద్దిపాటి బంగారం, రెండుసెట్లలో ఉన్న పూడిగుడిసె కూడా తాకట్టులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సత్వరమే స్పందించి కౌలురైతు కుటుంబాన్ని ఆదుకోవాలని, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకోవడంతోపాటు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో నాయకులు ఎస్.కె ఇమామ్, షరీఫ్ ఉన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న కౌలురైతు సంఘం నాయకులు

ఇన్సూరెన్స్ ఉద్యోగుల పెన్షన్ అసమానతలపై ఆందోళన

ప్రజాశక్తి-తెనాలి

కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న పెన్షన్ విధానంలో అసమానతలను వ్యతిరేకిస్తూ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ విశ్రాంత ఉద్యోగులు బుధవారం ఆందోళన చేశారు. స్థానిక బోస్‌రోడ్డులోని ఓరియంటల్ ఇన్సూరెన్స్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులకు 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తున్నారని, కాని జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ తదితర ఉద్యోగులకు 15 శాతంమే చెల్లిస్తున్నారని తెలిపారు. అసమానతలను తొలగించి, అందరికీ 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఓరియంటల్, జనరల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా, న్యూ ఇండియా ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీల విశ్రాంత ఉద్యోగులు గాలి భూషణబాబు, వై.వెంకటేశ్వరరావు, జి.కృష్ణయ్య, కె.చంద్రమౌళి, పి.పల్లంబరావు, వి.శ్యామ్‌సుందరరావు, బి.రవికుమార్, పి.కృష్ణప్రసాద్, డి.ప్రసాదరావు, కె.రామారావు, పి.నాగేశ్వరరావు, బి.అశోక్. పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న జిఐఎస్ విశ్రాంత ఉద్యోగులు



క్రీడాకారులతో వీసీ మనోజ్ కుమార్

జాతీయస్థాయి క్రీడల్లో ఎపి ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఈ నెల 18, 19, 20 తేదీల్లో జరిగిన నేషనల్ లెవల్ ఇంటర్ ఇంజినీరింగ్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యార్థులు బహుమతులు సాధించారు. రోప్ స్కిప్పింగ్ సింగిల్స్ బౌన్స్ పోటీల్లో పి.విష్ణువర్ధన్‌రెడ్డి మొదటి బహుమతిని, రోప్ స్కిప్పింగ్ స్పీడ్ స్ప్రింట్‌లో తృతీయ బహుమతిని సాధించారు. స్పీడ్ స్ప్రింట్ రిలే, డబుల్ డచ్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. టెన్నిస్ సింగిల్స్ వి.ప్రీతమ్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకోగా, మహిళల వాలీబాల్, బాస్కెట్‌బాల్‌లో ఎస్ఆర్ఎం జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. క్రీడాకారులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్ అరోరా, స్పోర్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మితాకుమారి, అబ్దుల్ మొహిమిన్, కోచ్ వంశీ అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్ చెంగయ్య

అంగన్వాడీల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుంటే 8వ తేదీ నుండి చేపట్టే నిరవధిక సమ్మెలో అంగన్వాడీలంతా పాల్గొనాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలివ్వాలని, పెండింగ్లో ఉన్న అద్దె సెంటర్లను ఇవ్వాలని, 2017 నుండి టీఏ ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలన్నారు. యూనియన్ నాయకులు కిరణ్మయి, హేమలత, సుహాసిని, జయ, పూర్ణిమ, తిరుపతమ్మ, కోటేశ్వరమ్మ, జయశ్రీ పాల్గొన్నారు.

పురుషోత్తమన్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ న్యాయ శాస్త్ర విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ ఎస్.పురుషోత్తమన్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. 'ట్రీట్మెంట్ అఫ్ వార్ క్రైమ్స్ అండర్ ఇంటర్నేషనల్ క్రిమినల్ లా విత్ స్పెషల్ రిఫరెన్స్ టు డార్ఫర్ ట్రయల్స్' అంశంపై పరిశోధనకుగాను వర్సిటీ పీజీ డిపార్ట్మెంట్ అఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ (లా డిపార్ట్మెంట్) నుండి పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. గైడ్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీగౌరి వ్యవహరించారు. పురుషోత్తమన్ తిరుపతి జిల్లా శ్రీసిటీలో టి.హెచ్.కె ఇండియా ప్రై.లిమిటెడ్, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు.



అపరాలు సాగు చేయండి

వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండ రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ రైతులతో సమావేశమై వ్యవసాయం కోసం ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలు గురించి వివరించారు. పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ఆధారంగా రైతులు అపరాల సాగుపై దష్టి పెట్టాలి అని సూచించారు. అలాగే అపరాల సాగుపై రైతులకు అవగాహన , శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



మాట్లాడుతున్న ఎఇ గాంధీ బాబు

ఆర్‌బికెలో శనగలకు అధిక ధర వసూలు

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక మండల పరిషత్ నూతన భవన కార్యాలయంలో బుధవారం మండల సమావేశం ఎంపిపి ఈదర రాధిక అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జడ్పిటిసి తుర్లపాటి చౌడయ్య మాట్లాడుతూ ముప్పాళ్ళలోని రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే శనగలను అధిక ధర వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విరిగిన స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని ఏఈ గాంధీ బాబు తెలపటంతో విద్యుత్ శాఖ అధికారులు ఫోన్ చేస్తే అందుబాటులో ఉండరని విద్యుత్ సమస్యలు మీరే మీ పరిష్కరిస్తారని వైసీపీ మండల కన్వీనర్, కొచ్చర్ల గ్రామ సర్పంచ్ కోపెల దేవరాజ్ అనటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వైయస్సార్ క్రాంతి పదం ద్వారా మహిళలకు రాయితీతో ఆటోలను అందిస్తున్నట్లు ఏపీఎం రంగారెడ్డి తెలిపారు. తాగునీటి అవసరాల కోసం జనవరి మాసంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేస్తారని ఎన్ఎస్పి ఏఈ తెలిపారు. ఎంపీడీవో ఏవి రంగనాయకులు మాట్లాడుతూ ఈ నెల 27 నుండి కులగణన చేపడతామని, సచివాలయాల పరిధిలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోలి భాగ్యలక్ష్మి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమాన్ని ఏపీఎస్ఆర్టీసీ గుంటూరు జోన్ 3, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఎన్. శ్రీనివాసరావు సందర్శించారు. వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమ నిర్వహణ, పరిశుభ్రత బాగుందని ప్రశం సించారు. ఏపీఎస్ఆర్టీసీ లో చిన్న ఉద్యోగి గుమ్మడి వెంకటేశ్వరరావు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం తమకు గర్వకారణమన్నారు. గుమ్మడి దంపతులను అభినందించారు. అన్న దానానికి తన వంతు ఆర్థిక సహా యాన్ని అందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఎస్.డి.ఐ కె. రమేష్ పాల్గొన్నారు.

త్వరలో ఇనాం సెటిల్మెంట్

- రీ సర్వేపై రైతులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్
- ఫామ్-8 ద్వారా జాబితాలో తప్పులు సరి



ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాలోని అగ్రహారం భూములకు రీ సర్వే ద్వారా సెటిల్మెంట్ చేసి రైతులకు భూ హక్కు కల్పించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. రీ సర్వే సమీక్షలో భాగంగా బుధవారం వినుకొండ మండలం శివాపురం గ్రామంలో రైతులతో సమీ క్షించి భూ సర్వే హద్దులను సందర్శించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మేజర్ జంక్షన్ పాయింట్ల వద్ద సర్వే రాళ్ళు వేయడం జరిగిందన్నారు. జిల్లాలో 197 గ్రామాలు భూమి సర్వే చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఫేస్-1, 52 ఫేస్-2, 45 పేస్ 3 100 గ్రామాలకు గాను 162 గ్రామాల్లో రీసర్వే జరిగిందని చెప్పారు. నూజెండ్ల,వినుకొండ ,బొల్లాపల్లి, ఈపూరు, నరసరావుపేట ప్రాంతాల్లో అన్ సెటిల్మెంట్ ఇనాం, అగ్రహార భూములు ఉన్నాయని, 1956 ఇనాం పాలిష్ యాక్ట్ ప్రకారం సెటిల్మెంట్ చేసి రైతులకు హక్కులు కల్పిస్తామని చెప్పారు. శివాపురం, నాగులవరం, వి. అప్పపురం, తిమ్మాపురం, అంగలూరు, గుమ్మంపాడు లింగంగుంట విప్పర్ల మొత్తం 11 గ్రామాల్లో అగ్రహారం భూములకు సెటిల్మెంట్ చేసి ఒఆర్‌సి పత్రాలు త్వరలో అందజేయనున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 సంవత్సరాలు పైబడిన అసైన్డ్ భూములు సుమారు 6000 ఎకరాలకు రైతులకు అమ్ముకునేందుకు హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఓటర్ జాబితాలో తప్పులు సరి చేసే ప్రక్రియ జరుగుతుందని, ఫామ్-8 ద్వారా విచారించి సరి చేస్తున్నామన్నారు. ఒకే ఇంటి నెంబర్ పై 10కి పైన ఉన్న ఓట్లు వివరాలు విచారించి ఇంటి నెంబర్ కు బై నెంబర్ ద్వారా ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 3880 ఇంటి నెంబర్లను గుర్తించగా వీటిలో 50 వేల ఓట్లు ఉన్నాయని వాటిపై విచారించి తప్పులు సరి చేస్తామని తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ కిరణ్ కుమార్ ఉన్నారు.

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

నూజెండ్ల మండల రీ సర్వే పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూజెండ్ల మండలం తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు, అక్కడ పని చేస్తున్న రీ- సర్వే పనులను పరిశీలించారు. రీ -సర్వే పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందిని వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని గురజాల ఆర్డీవో రామ కాంత్ రెడ్డి ఆదేశించారు,మండలంలోని దామెర పాడు, మిట్టగుడిపాడు, రెంటాల గ్రామాలను సందర్శించి జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు దామరపాడు లో 1127.90 ఎకరాలు మెట్టగుడిపాడు లో 3124.55 ఎకరాల రీ సర్వే 82 శాతం పూర్తయిందని, మిగతావి డిసెంబర్ 10 కల్లా పూర్తి చేస్తే రికార్డ్స్ బుక్స్ ముద్రించడానికి అవకాశం ఉందన్నారు రెంటాల గ్రామంలో ఇప్పుడే రీ సర్వే ఆరంభమైందన్నారు. రీ సర్వే జరిగేటప్పుడు సంబంధిత భూ యజమాని తప్పనిసరిగా ఉండాలన్నారు సమస్యలు ఉంటే తొలగిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, డి ఐ ఓ ఎస్ జయరాజు, మండల సర్వేయర్ సుధాకర్, అర్జున్,నరేష్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



కేంద్ర పరభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 26 నుండి వచ్చే ఏడాది జనవరి 26 వరకు నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబం ధిత మండల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల మునిసిపల్ కమిషనర్లు, మండల అధికారులతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై ముందస్తు అవగాహన కార్య క్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 4 ఐ.ఈ.సి (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్) వాహనాలు రానున్నయన్నారు. జిల్లా నోడల్ అధికారులు సూచించిన రూట్ మ్యాప్ ఆధారంగా అన్ని గ్రామ పంచాయతీలలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. వాహనాలకు స్వాగతం పలకడంతో పాటు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో వారి అనుభవాలను తెలియ పరిచేలా ప్రసం గాలు నిర్వహించాలని, మండల టీములలో ప్రతి ఒక్కరికి ఒక్కొక్క విధిని కేటాం యంచి ఆయా పనులు వారికి అప్పగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. అర్హత ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి వారికి అమ లయ్యేలా చర్యలు చేపట్టాలని, బ్యాంకర్ల ద్వారా కియోస్క్ లు ఏర్పాటు చేయాలని, సాంకేతిక పరిజ్ఞాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రమేయాన్ని అధికారులకు వివరించారు. వీలైంత మంది ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. మొబైల్ రెస్పాన్సివ్ ప్లాట్ ఫారంను మండల స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్,అర్బన్ ప్రాంతములో డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, డి.పి.ఓ భాస్కర్ రెడ్డి, ఉద్యాన శాఖాధికారి బిజె బెన్ని తదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-నాదెండ్ల

ఐసిడిఎస్ నాదెండ్ల ప్రాజెక్టు లోని సాతులూరు సెక్టార్ నందు బుధవారం భేటీ బచావో బేటి పడావో అనే ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు జడ్పీహెచ్ఎస్ స్కూల్ సాతులూరులో బాలికలకు బాలల హక్కులు,బాల్యవివాహాల గురించి అవగాహన కల్పించారు. కిషోర్ బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,పోషకాహార విలువల గురించి అవగాహన కల్పించారు సమాజంలో ఆడపిల్లలు మంచి ప్రవర్తనతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని బాగా చదువుకొని మంచి ప్రయోజకులుగా నిలవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ కె.పద్మ, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, అంగన్వాడీ టీచర్లు కె.రమాదేవి, విజయలక్ష్మి, మాధవి, సీతామాలక్ష్మి, కల్పన, సిహెచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు

గోళ్లపాడు కెజిబివికి ఇన్వర్టరు అందజేత

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని గోళ్ళపాడు కెజిబివి పాఠశాలకు సత్తెనపల్లి కి చెందిన షేక్ సుభాని మరియు అతని స్నేహితుడైనా కటకం వెంకట నాగ సర్వేశ్వరరావు సహాయ సహకారంతో పరీక్షల దృష్ట్యా పాఠశాలకు రూ. 20వేల విలువచేసే ఇన్వర్టర్‌ను అందజేశారు. దాత సుభానిని ప్రిన్సిపల్ ఝాన్సీ సుహర్లత అభినందించారు.



'ఎమ్మెల్యే దౌర్జన్యాలు తగదు'

ప్రజాశక్తి - వినుకొండ

పాలనాపరమైన సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్న తన లాంటి వారిపై స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పోలీసులను అడ్డుపెట్టుకొని తనపై తప్పుడు కేసులతో అణచివేయాలని చూస్తున్నారని లోక్ సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు, శావల్యాపురం మాజీ సర్పంచ్ జుజ్జురి ఐరామూర్తి ఆరోపించారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. శావల్యా పురం మండల కేంద్రం జాతీయ రహదారి పక్కన బస్ షెల్టర్ ఆనుకొని ఉన్న పంచాయతి తాగునీటి బావిని అక్రమంగా వైసిపి నాయ కులు కూల్చివేసి, చట్ట విరుద్ధంగా షాపింగ్ కాంప్లెక్స్ అక్రమ నిర్మాణం చేశారని, హైకోర్టు ఆదేశించినప్పటికీ ఆ అక్రమ నిర్మాణంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. శావల్యాపురం పంచాయతి కార్యదర్శి మహేందర్ ద్వారా తనపై తప్పుడు ఫిర్యాదు చేయించి పోలీసుల ద్వారా వేధింపులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. శావల్యాపురానికి చెందిన బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి అంబటి అయ్యన్న ఇంటి వద్ద ఉన్న మురుగునీటి సమస్యపై ఫిర్యాదు చేసినా పరిష్కరించలేదన్నారు.

విద్యార్థులకు టిటి వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 96 మంది విద్యార్థులకు టిడి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సరోజిని మాట్లా డుతూ విద్యార్థులు అనారోగ్యం భారిన పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా వ్యాక్సినేషన్ నిర్వ హించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజశేఖం పాల్గొన్నారు.

అధిక ఫారం-7లపై త్రిసభ్య కమిటీతో పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఓటర్ల జాబితాలో ఉన్న ఫొటో సిమిలర్ ఎంట్రీలు (పీఎస్ఇ), డెమాగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను (డీఎస్ఈ)లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే పరిశీలించి, పరిష్కరిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఉన్న పీఎస్ఈ, డీఎస్ఈ వివరాల ప్రకారం ఓటరు నమోదు అధికారులు (ఈఆర్వోలు) ఫార్మేట్-ఎ ని జనరేట్ చేసి, రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత ఓటరు ఇంటికి పంపుతామన్నారు. 15 రోజుల్లో రిజిస్టర్ పోస్ట్ అందుకున్న ఓటరు సిమిలర్ ఎంట్రీకి సంబంధించి తనకు ఎక్కడ ఓటు కావాలో ఫార్మేట్‌లో నిర్దేశించిన ప్రాంతంలో టిక్ చేసి ఈఆర్వోకు తిరిగి పోస్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. నిర్దేశిత సమయంలో ఓటరు నుంచి రిప్లై రాకపోతే బీఎల్వో క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నమోదు చేసిన వివరాలు ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి సిమిలర్ ఎంట్రీలు ఉన్న ఓటర్లు వారు ప్రస్తుతం నివాసం ఉన్న ప్రాంతంలోనే ఓటు ఉండేలా ఫార్మేట్-ఏలో టిక్ చేసి సంబంధిత ఈఆర్వోకి తిరిగి రిజిస్టర్ పోస్ట్ చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఎస్ఎస్ఆర్-2024కి సంబంధించి వచ్చిన క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. ఒక వ్యక్తి ఐదు కంటే ఎక్కువ ఫారం-7లు నమోదు చేస్తే అలాంటి క్లెమ్స్‌ను త్రిసభ్య కమిటీ స్వయంగా పరిశీలించి ఓటరు నమోదు అధికారికి క్లెయిమ్ ఎవరిపై పెట్టబడినదో వారి సాధారణ నివాస పరిస్థితులు పరిశీలించి నివేదిక సమర్పిస్తారన్నారు. త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఓటరు నమోదు అధికారి ఫారం - 7 క్లెయిమ్ పెట్టిన వారికి మరియు ఎవరి పేరు తొలగించవలెనో వారికి నోటీసులు ఇచ్చి విచారిస్తారు. తదుపరి విచారణలో ఓటర్లు స్థానికంగా సంబంధిత డోర్ నంబర్లో ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా అర్హులైన ఓటర్లను తొలగింపుకు ఫారం 7లు దరఖాస్తులు చేసే వారిపై ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు. సమావేశంలో ఆప్ నాయకులు డాక్టరు టి.సేవాకుమార్, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు ఆర్.భాస్కరరావు, సిపిఎం నాయకులు వై.కృష్ణ కాంత్, కాంగ్రెస్ నాయకులు బి.సునీల్, టిడిపి నాయకులు కె.శివరామయ్య, వైసిపి నాయకులు ఎ.జోసఫ్‌కుమార్, ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

బిఎల్ఓలు రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలి

ప్రతి బిఎల్ఓ తప్పనిసరిగా ఓటర్ల చేర్పులు, తొలగింపుల రిజిస్టర్ నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల విభాగ విధుల నిర్వహణపై ఏఈఆర్ఓలతో సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో ఓట్ల చేర్పులు, తొలగింపులకు, 17-18 ఏళ్ల ప్రోస్పెక్టివ్ వివరాలు, షెల్టర్‌లెస్ ఓటర్ల వివరాలకు సంబంధించిన రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఒక్కరికే రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారికి పియస్సి/డియస్సీ, ఫార్మేట్-ఏ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేయాలన్నారు. ఓటర్ల నుండి వచ్చిన కన్ఫర్మేషన్ లెటర్ ద్వారా సరి చేయాలని, సదరు వివరాలను ఏఈఆర్ ఓలు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించాలని స్పష్టం చేశారు. బిఎల్ఓలు సెలవులో ఉన్నా లేదా క్రమశిక్షణా చర్యలుకు గురై ఉన్నా వారి స్థానంలో నూతన బిఎల్ఓలను కేటాయించాలని ఎన్నికల విభాగ సూపరింటెంట్ ని ఆదేశించారు. రాజకీయ పార్టీల నుండి, ప్రజల నుండి అందిన ఫారాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా పరిష్కరించాలన్నారు. సూపర్వైజరి అధికారులు తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధుల్లో ఉండాలన్నారు. సమావేశంలో పశ్చిమ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మి శివజ్యోతి, ఏఈఆర్ఓలు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ పాల్గొన్నారు.



డోకిపర్రులో 'జగనే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ కార్యక్రమాల బోర్డు ఆవిష్కరణ, వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. డోకుపర్రు గ్రామ సచివాలయానికి నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కింద రూ.33 కోట్లకు పైగా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఎంపిపి ఎం.స్వప్న మాట్లాడుతూ రాబోయే కాలంలో సంక్షేమ రాజ్యం విరాజిల్లాలంటే జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎం చేయాలన్నారు. జెడ్‌పిటిసి కె.సిద్ధయ్య మాట్లాడుతూ డోకిపర్రుకు కత్తెర సురేష్ కుమార్ ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి పి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి బి.రమేష్, వైసిపి మండల అధ్యక్షులు టి.వంశీకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ అబ్బాస్, బాలస్వామి పాల్గొన్నారు.

26న జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి-తాడేపల్లి

కుంచరపల్లి అరవింద హైస్కూల్లో ఈ నెల 26వ తేదీ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయని జిల్లా జాయింట్ సెక్రటరీ కె.అరవిందకుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగే ఈ ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. రాష్ట్ర అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కులగణన సర్వేకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

ప్రజాశక్తి మంగళగిరి

కులగణన సర్వే ఎంతో సున్నితమైన అంశమని, ఓపిగ్గా విషయాన్ని సేకరించాలని డీఎల్‌డీఓ కె.పద్మావతి సూచించారు. స్థానిక రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదిక ఆవరణలో కుల గణన సర్వేపై బుధవారం అవగాహన కల్పించారు. పద్మావతి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి వారం రోజుల పాటు కార్పొరేషన్ పరిధిలో కులగణన జరుగుతుందని, యంత్రాంగం సిద్ధం కావాలని ఆదేశించారు. కులగణన గురించి ముందుగానే వలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి, అపోహలను తొలగించాలని సూచించారు. సర్వేలో కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలనే నమోదు చేయాలని, వాటికి సంబంధించిన ధ్రువప్రతాలను అడగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి, ఎవరి కులం వారికే నమోదు చేయాలన్నారు. ఎవరైనా కులం పేరు చెప్పడానికి ఇష్టపడకపోతే, వారిని బలవంతం చేయవద్దని, ఇది స్వచ్ఛందమేనని అన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, ప్లానింగ్, సంక్షేమ శాఖల నుంచి ఎంపిక చేసిన సూపర్‌వైజర్‌లు ఈ సర్వేను పర్యవేక్షిస్తారన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, డీసీపీ అశోక్‌రాజు, ఏసీపీ వెంకటేశ్వర్లు, సెక్రటరీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్‌డిఒ పద్మావతి.. హాజరైన సిబ్బంది

ఆలపాటి పెళ్లి కానుక అందజేత

ప్రజాశక్తి- తెనాలిరూరల్



స్థానిక 16వ వార్డుకు చెందిన గంటెనపల్లి కృష్ణారావు, లక్ష్మి దంపతుల కుమార్తె తిరపతమ్మ కు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పెంళ్లి కానుక అందజేశారు. తిరపతమ్మ వివాహం సందర్భంగా ఆమెకు చీర, సారేతో పాటు ఉంగరాన్ని బహూకరించారు. టిడిపి నాయకులు డి.అనిత, జె.మహేష్ తదితరులు కానుకను అందించారు.

నేడు వైకుంఠపురం ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వైకుంఠపురం ఆలయంలో గురువారం హుండీ లెక్కిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎం.తిమ్మానాయుడు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 గంటల నుండి లెక్కింపు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు పాల్గొనొచ్చని పేర్కొన్నారు.

మట్టి ఖర్చులకు టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

చిర్రావూరుకు చెందిన ఉన్నం రాజేష్ బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. భౌతికకాయాన్ని టిడిపి నాయకులు రాజేష్ సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం రాజేష్ కుటుంబ సభ్యులకు రూ.10 వేల సాయాన్ని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు అందజేశారు.



సాయం అందిస్తున్న టిడిపి నాయకులు



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం దోహదం

ప్రజాశక్తి-తెనాలి

విద్యార్థులు పాఠశాల దశ నుంచి పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని, అది జ్ఞాన సముపార్జనకు దోహదం చేస్తుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ అన్నారు. స్థానిక బిసి కాలనీలోని వేజళ్ల వెంకటసుబ్బారావు పురపాలక ప్రాథమిక పాఠశాల్లో బుధవారం విద్యార్థులకు నీతి కథల పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని వేజళ్ల వెంకటసుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భాష నేర్చుకోవటానికి, పద దోషాలను తెలుసుకోవటానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుందని చెప్పారు. నీతి కథలు చదవటం ద్వారా నిజజీవితంలో వ్యక్తిత్వాన్ని పెంపొందిచుకునేందుకు దోహదపడుతుందన్నారు. పుస్తకాలను ట్రస్టు సభ్యులు వేజళ్ల నవ్య అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలనర్సయ్య, అర్జున్, తిరుమలరావు, ట్రస్టు సభ్యులు శ్రీదేవి పాల్గొన్నారు.



విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగరాజుకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

సివిల్ సప్లయిస్ విజిలెన్స్ మండల కమిటీ సభ్యునిగా ఇటీవల నియమితులైన సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్‌క్లబ్ ఇన్‌ఛార్జి నాయుడు నాగరాజును ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు బుధవారం సత్కరించారు. ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్టులు ఎం.సిరిబాబు, బి.సాంబశివరావు, షేక్ సుభానీ, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నెహ్రూనగర్ రామాలయంలో చద్ది కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నెహ్రూ నగర్ మెయిన్ రోడ్డులోని కొదండరామాలయం స్వామి దేవాలయంలో బుధవారం వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ సహకారంతో దీక్షాపరులకు ఆలయ ధర్మకర్త ఆళ్ల శ్రీనివాసరావు చద్ది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు దీక్షాపరులకు చద్ది వడ్డించారు. నెహ్రూ నగర్ నగర్ పరిసర ప్రాంతాల్లో దీక్షాపరులు ప్రతిరోజూ ఈ చద్ది కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో బండి రామప్రభు, డేగల వెంకట్రావు, ఇ.శంకరరావు, పి.భాస్కరరావు, సిహెచ్.రవికుమార్, అనిల్ పాల్గొన్నారు.





అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వెయిట్ లిఫ్టింగ్ సెంటర్లో అంతర్ కళాశాలల పురుషుల, మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, ఎంపికలు బుధవారం జరిగాయి. పోటీలకు వర్సిటీ పరిధిలో ఉన్న వివిధ కళాశాలల నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులకు 10 విభాగాల్లో, మహిళలకు 10 విభాగాల్లో పోటీలు నిర్వహించగా పురుషుల విభాగంలో తెనాలికి చెందిన ఎవిఎన్ డిగ్రీ కాలేజీ, మహిళా విభాగంలో గవర్నమెంట్ ఉమెన్స్ కళాశాల, గుంటూరు ఛాంపియన్‌షిప్‌లు పొందాయి. ప్రతిభ కనబర్చిన లిఫ్టర్లను వచ్చేనెల ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహించే అంతర్ వర్సిటీ పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో ఎఎన్‌యు క్రీడా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి.జాన్సన్, ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి బడేటి వెంకటరామయ్య, ఇంటర్నేషనల్ కోచ్ అమర్నాథ్, సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్.శేషగిరిరావు, కె.భానుప్రసాద్ పాల్గొన్నారు.

ఎఎన్‌యు కమ్యూనిటీ రేడియోకు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు

భూసారం, సేంద్రీయ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎఎన్‌యు కమ్యూనిటీ రేడియోకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త ప్రాజెక్టు నిర్వహణకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రాజెక్టు వివరాలను జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూసారం, సేంద్రీయ ఎరువుల పట్ల రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు నిర్వహణకు వర్సిటీలోని కమిటీ కమ్యూనిటీ రేడియో ఎంపికైంది. ఈ రేడియో ద్వారా ఏడాదిపాటు రైతులకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిపార్ట్మెంట్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది. ఈ ప్రాజెక్టుకు దేశంలోని 65 కమ్యూనిటీ రేడియో కేంద్రాలను గుర్తించగా ఏపీలో ఎఎన్‌యులోని కమ్యూనిటీ రేడియోను ఎంపిక చేశారు. ఏపీ, తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఏకైక కమ్యూనిటీ రేడియోగా వర్సిటీలోనే ఉండడం గమనార్హం. కమ్యూనిటీ రేడియో ద్వారా ఇప్పటికే వర్సిటి పరిధిలో రైతులకు వ్యవసాయ రంగంలో మార్పులు, ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. భూసారం, సేంద్రియ ఎరువులు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టుకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక తోడ్పాటు అందించనుంది. ఈ విషయాన్ని నాగర్జున ఫర్టిలైజర్స్ ప్రతినిదులు శ్రీకాంత్, సింగ్‌లు బుదవారం యునివర్సటీకి వచ్చి వీసీ పి.రాజశేఖర్‌ను కలిసి చెప్పారు. అనంతరం జర్నలిజం విభాగంలోని కమ్యూనిటీ రేడియో సెంటర్‌ను సందర్శించారు. ఏడాది పాటు రోజుకు అరగంటపాటు నడిచే ఈ ప్రోగ్రామ్ 180 కార్యక్రమాలను నిర్వహిస్తారు.



హిందూ ఫార్మసీలో ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు



పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో బుధవారం 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవ వేడుకలను ఫార్మాసూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ విభాగాధిపతి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం ప్రారంభించారు. ఈ సంవత్సరం ఇండియన్ ఫార్మాసుటికల్ అసోసియేషన్ ప్రతిపాదించిన థీమ్ 'జాయిన్ ఫార్మసిస్ట్ టు ఎన్స్యూర్ పేషెంట్ సేఫ్టీ' అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారు. కళాశాల గ్రంథాలయంలో షా బుక్‌హైస్ ప్రైవేటు లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ జి.సురేష్‌బాబు సహకారంతో ఫార్మసీ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. లియో గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ వారి సహకారంతో విదేశీ విద్యపై అవగాహన కార్యక్రమంలో యుఎస్ఎ, కెనడా, యుకె దేశాలలో విద్యను అభ్యసించటానికి అవసరమైన అర్హతలను గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.



నిధులివ్వకగా నిలిచిన నాడు-నేడు

ప్రజాశక్తి-తాడేపల్లి

నిధులు విడుదల చేయని కారణంగా నులకపేట జెడ్‌పి పాఠశాలలో నాడు-నేడు పనులు ఆగిపోయాయి. గత జూన్‌లో 8 లక్షలు నిధులు వచ్చాయి. దాంతో కొంతమేర అభివృద్ధి పనులు జరిగాయి. మొదటి దశలో వచ్చిన నిధులతో ప్రస్తుతం ఉన్న బిల్డింగ్‌పై అదనపు గదులు నిర్మించారు. ఆ పక్కనే శిథిలావస్థకు చేరిన రెండు గదులను పగులగొట్టారు. అదే స్థలంలో కింద రెండు గదులు, పైన రెండు గదులు మొత్తం నాలుగు గదులు నాడునేడు పనుల్లో పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. నిధులు కొరత పేరుతో దాన్ని రెండు గదుల నిర్మాణానికి కుదించారు. ఆ రెండు గదుల నిర్మాణానికీ నిధులు కేటాయించకపోవడంతో నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఇనుప పిల్లర్లు మొండిగా వెక్కిరిస్తున్నాయి.


అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖాధికారి రామచంద్రరావు తదితరులు

దేవరంపాడులో నగరవనం కోసం రూ.2 కోట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాజుపాలెం మండలంలోని దేవరంపాడు వెంకటేశ్వర స్వామి ఆలయం, సమీపంలోని అటవీ ప్రాంతాన్ని జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు బుధవారం పరిశీలించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు కృషి కారణంగా నగరవనం ఏర్పాటుకు కేంద్ర అటవీ శాఖ అనుమతిచ్చిందని, రూ.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దేవరంపాడు నగరవనంలో పంచతత్వ వాకింగ్ ట్రాక్, సిద్ధ నడక, అప్రోచ్ రోడ్డు వెంట మొక్కలు నాటడం, తులసివనం, మందారవనం, చందనవనం, సంపంగివనం మొదల్కెన వనాలు, పొంగల్ షెడ్లు, ఫలహారశాల, తాగునీరు సౌకర్యం, విశ్రాంతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పార్కింగ్ సౌకర్యం లాంటి అనేక సౌకర్యాలు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరమణ, ఉప రేంజ్ అధికారి నీలిమా, బీట్ ఆఫీసర్ గోవిందరాజు పాల్గొన్నారు.

వివిఐటిలో ప్రపంచ తెలుగు బాలల పండుగ బాలోత్సవ్

11, 12, 13 తేదీల్లో నిర్వహిస్తామని చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రకటన - పోస్టర్ ఆవిష్కరణ


బాలోత్సవ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్, అధ్యాపకులు

ప్రజాశక్తి-తెనాలి

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేలా ప్రపంచ తెలుగు బాలల పండుగ 'బాలోత్సవ్-2023' నిర్వహిస్తున్నట్లు వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (వివిఐటి) కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. పెదకాకాని మండలం నంబూరులోని కాలేజీలో బుధవారం ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. వచ్చేనెల 11, 12, 13 తేదీల్లో మూడ్రోజులపాటు బాలోత్సవ్-2023 నిర్వహిస్తున్నామన్నారు. 2017 నుంచి కళాశాల్లో బాల్సోతవ్ నిర్వహిస్తున్నామని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్నారని చెప్పారు. అయితే ఈ ఏడాది డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి, భారత ప్రభుత్వ సహకారంతో ఆధునిక సాంకేతికత మేళవింపుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి, అధికార భాషా సంఘం, ఎపిఎస్ఆర్‌టిఎస్ సహకారం కూడా ఉందన్నారు. విద్యార్థుల మేథస్సుకు పదును పెట్టేందుకు బాలోత్సవం ఒక వేదిక కానుందన్నారు. బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ కె.గిరిబాబు మాట్లాడుతూ 20 అంశాలు, 61 విభాగాలుగా పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి అంశంలోనూ సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాలుంటాయన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు సీనియర్స్ విభాగంలో, 5, 6, 7 తరగతుల విద్యార్థులు జూనియర్స్ విభాగంలో, నర్సరీ నుంచి 4వ తరగతుల విద్యార్థులు సబ్ జూనియర్స్ విభాగాల్లో పోటీకి అర్హులన్నారు. పోటీలలో వక్తృత్వం, చిత్రలేఖనం, కథా విశ్లేషణ, జనరల్ క్విజ్, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, శాస్త్రీయ, జానపద నృత్యాలు, సంగీతం వంటి అంశాల్లో పోటీలుంటాయన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారికి ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బాలోత్సవ్.ఇన్ వెబ్ ద్వారా రిజిస్ట్రేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని, వచ్చేనెల 2వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు. ఇతర వివరాలకు బాలోత్సవ్ సంధానకర్త నందిరాజు శివరామకృష్ణను 7386225336 నంబరులో సంప్రదించాలని సూచించారు. అనంతరం బాలోత్సవ్ పోస్టర్‌ను చైర్మన్‌తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, సాంకేతిక అంశాల నిర్వాహకులు డాక్టర్ ఎంవై భానుమూర్తి పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పేరుతో ఇబ్బంది పెట్టొద్దు : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి


బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

పెనుమాకలో రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల్ని ఇబ్బంది పెట్టడం సరికాదని సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి అన్నారు. ఇళ్లల్లో ఎవరూ లేని సమయంలో ఎంటిఎంసి అధికారులతో పాటు సచివాలయ అధికారులు ప్రొక్లెయినర్‌తో వెళ్లి గోడలను కూల్చడం సరికాదని చెప్పారు. బుధవారం పెనుమాకలో బాధితులను కలిసి సిపిఎం నాయకులు పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ధర్మారావు మాట్లాడుతూ తమ ఇళ్లు తొలగిస్తే మా కుటుంబం రోడ్డు పాలవుతుందని వాపోయారు. పోరంబోకు స్థలంలో ఉన్న ఇళ్లను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంటు బిల్లు చెల్లిస్తున్నామని, అన్ని మౌలిక సదుపాయాలు గత పంచాయతీ కల్పించిందని, ఇప్పుడు అధికారులు వచ్చి తొలగిస్తామనడం సరికాదని అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నా యంగా ఆ కుటుంబానికి టిడ్కో ఇంటిని కేటా యించాలని రవి కోరారు. వృద్ధ దంపతులను రోడ్డు పాలు కాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎస్‌కె పీరూసాహెబ్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పెంపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

2024 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఆన్‌లైన్ అప్లికేషన్ దరఖాస్తు చేసే గడువు తేదీని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు రుసుం లేకుండా ఈనెల 30 వరకు, రూ.50 ఆలస్య రుసుముతో వచ్చేనెల 1 నుండి 4వ తేదీ వరకు, రూ.200 ఆలస్య రుసుముతో 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉందని వివరించారు.